
కుత్బీగూడ న్యూ యంగ్‌మ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఇంద్ర ప్రస్థాన్ గణేష్ మండపంలో..


100 ఫీట్ రోడ్డులో బీజేపీ అధ్యక్షుడు జగదీష్ యాదవ్, శంకర్‌రావు, సుదర్శన్ ముదిరాజ్


పూజల్లో అలంకార బ్రహ్మ శృంగారం ఆత్రేయాచార్యులు, ప్యారసాని వెంకటేష్


బహుమతులు అందజేస్తున్న జీపీ రాములు


గోషామహల్‌లో..కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, వాసు ముదిరాజ్


జగన్నాథ్ ద్వారాలో.. పప్పుమాత్రే, ప్రదీప్‌రాజ్ తదితరులు

రూ.2.5 లక్షలకు లడ్డూ సొంతం చేసుకున్న కొళ్ల బ్రదర్స్ అభినవ్, కార్తీక్


ఆజంపురాలో లక్ష్మీఅర్చన పూజల్లో మహిళలు


పూజల్లో గాజుల అంజయ్య


ఉస్మాన్‌గంజ్‌లో..గోషామహల్ కాంగ్రెస్ నాయకులు సంతోష్‌గుప్తా

విఘ్నరాజాయ.. నమోస్తుతే!

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆయా మండపాల్లోని బొజ్జ గణపయ్యలను భక్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో గణపతి లడ్డూ వేలం నిర్వహిస్తున్నారు. గణపతి లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. పలు ప్రాంతాల్లో గణనాథుల నిమజ్జనాలను సందడిగా నిర్వహించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


అడిషనల్ డీసీపీ మాజిద్‌ను సన్మానిస్తున్న వెంకటేశ్ తదితరులు


అన్నదానంలో.. ఛత్రినాక ఏసీపీ సీహెచ్ చంద్రశేఖర్


సుమా ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో..


గౌలిపురాలో రూ.50,101లకు లడ్డూను దక్కించుకున్న రాహుల్, శివానీ దంపతులు


అంబికానగర్‌లో..


తాళ్లగడ్డ పద్మశ్రీ గణేష్ మండపంలో సౌత్‌వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్, ఏసీపీ మునావర్, ఇన్‌స్పెక్టర్ అభిలాష్


ఇందిరానగర్‌లో..


పూజల్లో సాయిబాబాచారి తదితరులు



సిందూర్ గణేష్ మండపంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు


పూజల్లో అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సునావత్ రవి, విజయ్ చౌదరి, బజ్జుగోప్


బేగంబజార్‌లో..బీజేపీ నాయకులు విజయ్ యాదవ్, ప్రదీప్ జైస్వాల్


జాంబాగ్‌లో.. ఫిషరిష్ చైర్మన్ మెట్టు సాయికుమార్


లలితాబాగ్‌లోని ఆపరేషన్ సిందూర్ గణనాథుడితో డీసీపీ స్నేహ మెహ్రా


గుడిమల్కాపూర్‌లో.. యోగ్‌రాజ్‌సింగ్ తదితరులు


హిందీ నగర్ మహాగణపతి అసోసియేష ఆధ్వర్యంలో..


ఫీల్‌ఖానా ఆర్యన్స్ స్పోర్ట్స్ గణపతి మండపంలో..


శ్రీరామభక్త సమాజంలో.. ఆనంద్‌కుమార్ గౌడ్, పద్మారావు


ఆసిఫ్‌నగర్ శ్యామ్‌నగర్‌లో..


చాంద్రాయణగుట్టలో..జుర్కీ రాజేందర్


జ్యోతిర్లింగాల గణనాథునికి పూజలు చేసిన శత్రు మాన్‌సింగ్, బజ్జుగోప్


గుడిమల్కాపూర్ శివాలయ గణపతి మండపంలో..కట్ట నాగేందర్

రూ.5.94 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న హనీ


సిటిజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


కోఠిలో..బీజేపీ నేత శైలేందర్ యాదవ్

ఐరావతం వినాయక మండపంలో.. న్యాయవాది సురేష్‌కుమార్ తదితరులు


శ్రీగణేష్ యూత్ అసోసియేషన్ మండపంలో..రాహుల్ అండ్ ఫ్రెండ్స్

శోభాయాత్రకు సర్వం సిద్ధం

ప్రధాన ఊరేగింపు తొందరగా బయలు దేరడానికి పోలీసుల చర్యలు

- ఇప్పటికే నిమజ్జనోత్సవ రూట్‌ను పరిశీలించిన అధికారుల బృందం
- 72 క్రేన్‌లు, 38 మొబైల్ టాయిలెట్స్, 1.07 లక్షల పాలిథీన్ కవర్లు

చార్మినార్: సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నగరంలో జరిగే ప్రధాన ఊరేగింపు పాతబస్తీ ద్వారా ట్యాంక్ బండ్ వరకు కొనసాగనుంది. ఇందులో భాగంగా బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఊరేగింపు కోసం ఇప్పటికే నగర పోలీసు కమిషనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్, జిల్లా కలెక్టర్‌లతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు రూట్‌ను స్వయంగా పరిశీలించారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం పాతబస్తీ చార్మినార్‌లో పర్యటించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా సంబంధిత పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఊరేగింపు బార్కాస్, చాంద్రాయణగుట్ట చౌరస్తా, ఫలక్‌నుమా, షంషీర్‌గంజ్, అలియాబాద్, శాలిబండ, లాల్ దర్వాజ మోడ్, చార్మినార్, మదీనా, నయాపూల్ ద్వారా అఫ్జల్‌గంజ్‌ల మీదుగా కొనసాగుతుంది.

రూ.2 కోట్ల నిధులతో 72 క్రేన్‌లు..

పాతబస్తీ నుంచి కొనసాగే నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు రూట్‌ను జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బాలాపూర్ నుంచి బార్కాస్, చాంద్రాయణగుట్ట ద్వారా నయాపూల్ వరకు పర్యటించారు. నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని గణేష్ యాక్షన్ టీం (గాట్) రౌండ్ ది క్లాక్ అందుబాటులో ఉండాలన్నారు. ఐదుగురు పారిశుద్ధ్య సిబ్బందితో ఒక టీంగా ఏర్పాటు చేసి ప్రతి 500 మీటర్లకు ఒక టీంను నియమించామన్నారు. ఇలా పాతబస్తీలో 19 టీంలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయన్నారు. సౌత్‌జోన్, సౌత్ ఈస్ట్ జోన్ల పరిధిలో రూ.2 కోట్ల నిధులతో 72 క్రేన్‌లను అందుబాటులో ఉంచామన్నారు. 1.07 లక్షల పాలిథీన్ కవర్లు, 38 మొబైల్ టాయిలెట్స్ అందుబాటులో ఉంచామన్నారు.


నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు..

ఊరేగింపునకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ చార్మినార్ డీఈ మల్లాది శ్రీధర్ తెలిపారు. ఫలక్‌నుమా, మీరాలం ట్యాంక్, ఛత్రినాక, హుస్సేనీ ఆలం, రాజన్నబావి తదితర ఐదు ప్రాంతాల్లో మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచి సంబంధిత ఏడీఈ, ఏఈలను విధి నిర్వహణలో ఉంచామన్నారు.

శివలాల్ సింగ్‌కు ఘన నివాళి

అబిడ్స్: దివంగత మాజీ ఎమ్మెల్యే శివలాల్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శివలాల్ సింగ్ స్మారక సమితి ఆధ్వర్యంలో ధూల్‌పేట ప్రాంతంలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, విద్యావేత్త జితేందర్ సింగ్, కార్పొరేటర్లు శశికళకృష్ణ, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరి సింగ్, ముఖేష్ సింగ్, అనిల్ సింగ్‌లతో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ..శివలాల్ సింగ్ ప్రజలకు చేసిన సేవలు అమోఘమన్నారు. ధూల్‌పేట్‌తో పాటు కార్వాన్, గోషామహల్ నియోజకవర్గాలలో శివలాల్‌సింగ్ ఎమ్మెల్యేగా పేద బడుగు వర్గాల సంక్షేమం కోసం, వారి ప్రగతి కోసం నిరంతరం పాటు పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు ఆనంద్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఆల పురుషోత్తమ్, చంద్రశేఖర్, రణవీర్ సింగ్, గ్యాని చందర్ సింగ్, నరేష్ సింగ్, ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు.


నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, జితేందర్ సింగ్

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

సుల్తాన్‌బజార్: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన శుక్రవారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం..కోఠి బడిచౌడికి చెందిన అమిత్ నాగ్‌నాథ్ సూర్యవంశీ(19) కోఠిలో పండ్ల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి తాగిన స్థితిలో ఇంటికి వచ్చి అన్నం తిని పడుకున్నాడు. శుక్రవారం ఉదయం అమిత్ నోటి నుంచి నురగలు రావడంతో అతని రూమ్‌మెంట్ షేక్ మూసా కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. వారు కాచిగూడలోని సీసీ షరాఫ్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే అతడు మృతిచెందాడని తెలిపారు. అతడి పెద్దనాన్న వినాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి స్వాధీనం

నాంపల్లి: అఫ్జల్‌సాగర్‌లోని ఓ వ్యక్తి ఇంట్లో 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..అఫ్జల్‌సాగర్‌లో ఉపాధ్యాయ సచిన్ అనే వ్యక్తి గంజాయిని విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్‌సి టీం గంజాయిని విక్రయిస్తున్న ఉపాధ్యాయ సచిన్‌ను పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నాంపల్లి ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్రవెల్లి అశోక్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలోని లలితాబాగ్, ఉప్పుగూడ, జంగమ్మెట్, చాంద్రాయణగుట్ట, రియాసత్‌నగర్, బార్కాస్ డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. వెంటనే ఆయా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


ఆకట్టుకున్న గుమ్మడి భన్వీ

నృత్య గురువు శేషుబాను సన్మానిస్తున్న దామోదర్ గుప్తా తదితరులు

కార్వాన్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో..

శ్లోకా ది స్కూల్ డైరెక్టర్ నాగేశ్వర్‌ను సన్మానిస్తున్న స్కూల్స్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

లంగర్‌హౌస్ శ్రీ త్రివేణి పాఠశాలలో..

గన్‌ఫౌండ్రీ: భారతీయ సంప్రదాయంలో గురువులను పూజించడం గొప్ప సంస్కారవంతమైన ప్రక్రియ అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురుదేవో భవ పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా గురువులను పూజించుకోవడం మన ప్రతీక అని కొనియాడారు. అంతకు ముందు నిజాంపేటకు చెందిన గుమ్మడి బన్వి చేసిన శివతాండవం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ప్రముఖ కూచిపూడి నాట్య గురువు డాక్టర్ పసుమర్తి శేషుబాబు, సంస్కృతి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మమతా సింగ్, అకాడమీ వ్యవస్థాపకులు కేవీ రమణారావు, లలితరావు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో..

గోల్కొండ: ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం పలు పాఠశాలల్లో ఘనంగా జరిగాయి. కార్వాన్ శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రధానాచార్యులు రాజేశ్వరి, రమేష్ తదితరులున్నారు. అదే విధంగా లంగర్‌హౌస్‌లోని శ్రీ త్రివేణి పాఠశాలలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులైన వీరభద్ర సింగ్, మాధవి, సత్యను ఘనంగా సన్మానించారు.

శ్లోకా ది స్కూల్‌లో..

జియాగూడ: ఉపాధ్యాయ వృత్తిని ఆదర్శంగా తీసుకొని విద్యా అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని శ్లోకా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శాంతినగర్‌లోని శ్లోకా ది స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయుల ను ఘనంగా సత్కరించారు. స్కూల్ డైరెక్టర్స్ రతన్ ప్రకాష్ జైస్వాల్, తిరుమలరావు, అన్వేష్, డైరెక్టర్ ప్రిన్సిపాల్, నాగేశ్వర్, ట్రస్మా అధ్యక్షుడె గాలయ్య, వైస్ ప్రిన్సిపాల్స్ అమితా, జయ, లావణ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ

చార్మినార్: పాతబస్తీలో శుక్రవారం మిలాద్-ఉన్-నబీ వేడుకలను పురస్కరించుకుని మక్కా మసీదులో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. గణేష్ నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని నగరంలో శోభాయాత్ర జరుగనుండడంతో ముస్లింలు తమ ర్యాలీలను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసుకున్నారు. దీంతో శుక్రవారం కేవలం మసీదులలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

ముస్లింలకు శుభాకాంక్షలు: సీపీ

మిలాద్-ఉన్-నబీ వేడుకలను పురస్కరించుకుని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రాతో కలిసి చార్మినార్‌లో పర్యటించారు. మక్కా మసీదులో జరిగిన సామూహిక ప్రార్థనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చార్మినార్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ..మహ్మద్ ప్రవక్త జయంతిని ముస్లింలు ఘనంగా నిర్వహిస్తున్నారని.. ముస్లింలందరికీ మిలాద్ శుభాకాంక్షలు అన్నారు.



టోలిచౌకీ చౌరస్తా వద్ద..

గోల్కొండ: మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సామూహిక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం పుణ్యకార్యమని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. సీనియర్ మజ్లిస్ నాయకులు సలామ్ ఖాలేదీ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శుక్రవారం టోలిచౌకీ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, సీనియర్ మజ్లిస్ నాయకులు ఆరూన్‌ఫరాన్ తదితరులు ఉన్నారు.


వేడుకల్లో పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, డీసీపీ స్నేహ మెహ్రా

టోలిచౌకీ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌసర్ తదితరులు